ఫలితాల్లో 'ప్రైవేటు' హవా

- ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు గుర్తింపు
- పై చేయి సాధించిన విద్యార్థినులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మనోళ్లు మెరిశారు. ఫైనల్ పరీక్షల్లో జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. బుధవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రైవేటు కళాశాలల హవా కొనసాగించగా.. విద్యార్థినులే పై చేయి సాధించారు. ప్రతిభ కనబర్చిన అత్యధిక మంది విద్యార్థులు సాధారణ కుటుంబాలకు చెందిన వారే కావడం విశేషం.

శ్రీచైతన్య రాష్ట్రస్థాయి ఆల్‌టైమ్ రికార్డు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో శ్రీచైతన్య యాజమాన్యం

ఇంటర్ ఫలితాల్లో ఖమ్మంలోని శ్రీచైతన్య కళాశాల రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించిందని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. ఇంటర్ ప్రథమ ఎంపీసీలో ఎస్.సాకేత్, రిషిక, మణికీర్తి, ప్రణతి, వినీల, ఉత్తేజిత, గణేష్‌లు 468 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో రిషిత, జోత్స్న, మనీష, ప్రియాంకలు 437 మార్కులు సాధించారు. ఎంఈఓఎసీలో హేమంత్ 479, సీఈసీ విభాగంలో సి తారరామ్ 478 మార్కులు, హెచ్ఈసీలో అజ్రా మహీన్ 493 సాధించారు. ద్వితీయ ఎంపీసీలో అంజలి 993, సిరి, నీరజ, భార్గవి, అంజలిలు 991, పండు, రిజ్వాన, యజ్ఞశ్రీలు 990 మార్కులతో రాణించారు. బైపీసీలో మనోజ్ఞ 987, పూజిత, వర్షిణి, మానసలు 986 మార్కులు సాధించారు. ఎంఈసీలో ఆకాష్ 932, సీఈసీలో ఆర్మన్‌పాషా 971 మార్కులతో రాణించారు. నిరంతర ప్రణాళిక, అత్యుత్తమ బోధనా విధానంతోనే అద్భుత ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ తెలిపారు. విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ బి.సాయి గీతిక, డీజీఎం చేతన్‌మాథుర్, డీన్ వర్మ, ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

న్యూవిజన్ విజయదుందుభి

మెరుగైన ప్రతిభ కనబర్చిన వారితో న్యూవిజన్ చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, బృందం

న్యూవిజన్ జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలతో విజయబావుటా ఎగురవేసిందని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో గోర్రెపాటి లలనికచౌదరి, ప్రణయ్‌లు 468, సంహిత, అజిత, మనస్విక్, యశ్విత్, భవ్య, ప్రణిత, రిషితలు 467 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో సూర్యతేజ 437, శీతల్, ఆకాంక్ష, నవీన, రూపశ్రీ, యశ్వంత్, బిందుప్రియలు 436 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో మోహన్ ఆదిత్య, వెంకటసాయి, అభిరామ్, వర్షిత్, మహస్వి 987 మార్కులు సాధించారు. బైపీసీలో జాగృతి పవార్, జశ్వంత్‌రామ్, అఖిల 983 మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయి మొదటి 10 మార్కులలో జూనియర్ ఎంపీసీ నుంచి 63 మంది విద్యార్థులు, జూనియర్ బైపీసీ నుంచి 21 మంది విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఎంపీసీలో 20 మంది, బైపీసీలో 15 విద్యార్థులు ప్రతిభ సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అకడమిక్ డైరక్టర్ కార్తీక్, డైరెక్టర్ సీహెచ్ గోపిచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు అభినందించారు.

కృష్ణవేణి మార్కుల సత్తా..

సత్తా చాటిన విద్యార్థులతో కృష్ణవేణి కళాశాల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు

కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో సత్తా చాటారని కళాశాల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. సీనియర్ ఎంపీసీలో హాసిని, వైష్ణవిలు 992 మార్కులు, నాగచైతన్య 988, చాతుర్య, చందనాప్రియ, ఆదిత్యలు 986 మార్కులు సాధించారు. బైపీసీలో సాయికిరణ్ 989 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో హాసిని 468, వివేక్, వార్షిత, భరత్ 467 మార్కులు సాధించారు. బైపీసీలో జ్యోత్స్న 438 మార్కులు, సిరిమహాలక్ష్మి 437, క్షీరజ, నవ్యశ్రీ, రోహిత్ 436 మార్కులు సాధించారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు రావడానికి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు సమష్టి కృషి చేశారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావులు తెలిపారు. నిరంతర కృషి, ఆధునిక విద్యావిధానంతో బోధన, విద్యార్థుల సహకారంతో విజయం సాధ్యమైనట్లు ప్రిన్సిపాల్ రాంచందర్ తెలిపారు.

రెజోనెన్స్ విజయభేరి

సత్తా చాటిన విద్యార్థులతో రెజోనెన్స్ డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులతో రెజోనెన్స్ విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్ తెలిపారు. సీనియర్ ఎంపీసీలో లక్ష్మీప్రసన్న 989, సాయితేజ 986, విగ్నేష్ 985 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో లిఖిత 985, వాసు శ్రీహిత 969, ఫర్హీన్‌బేగం 968 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థాయిలో రాణించారు. జూనియర్ ఎంపీసీలో సుజిత, నిహారికలు 467, ప్రేమ్‌సాయి, దివ్యతేజ, సాదియా ఫిర్దోస్‌లు 466 మార్కులు సాధించారు. వీరితోపాటు ఎంపీసీలో 400 మార్కులు దాటినవారు 250 మంది, జూనియర్ బైపీసీలో ఫర్హీన్ బేగం 430, వాసు శ్రీహిత 426, లిఖిత 425 మార్కులు సాధించింది. విద్యాసంస్థ స్థాపించిన నాటి నుంచి ప్రతి యేటా క్రమం తప్పకుండా విద్యార్థులను రాష్ట్రస్థాయిలో నిలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

'విద్యార్థులు ధైర్యంగా ఉండాలి'

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 24 : ప్రస్తుతం ఇంటర్మీడియట్, మరికొద్దిరోజుల్లో పదో తరగతి ఫలితాలు వెలువడుతున్న తరుణంలో ఫెయిలైన విద్యార్థులు ధైర్యంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ మాలతి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా తల్లిదండ్రులు పిల్లలపై ఏమాత్రం ఒత్తిడి తీసుకురావద్దని కోరారు. ఆందోళన, ఒత్తిడికి గురైనప్పుడు వైద్యులను సంప్రదించి తగు సాయం పొందవచ్చన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకోవచ్చన్నారు.

సింగరేణి గనులను సందర్శించిన డైరెక్టర్

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 24: సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం సింగరేణి గనులను ఉత్పత్తి ప్రణాళిక డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి బుధవారం సందర్శించారు. ఉష్ణోగ్రత అధికంగా పెరుగుతుండటంతో గనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక ఉత్పత్తి తీయడానికి పాటించాల్సిన నియమాలను గని అధికారులకు సూచించారు. బ్లాస్టింగ్ సమయంలో తగిన రక్షణ సూత్రాలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, జేవీఆర్ ఓసీ పీవో ప్రహ్లాద్, కాలరీ మేనేజర్ నర్సింహారావు, కిష్టారం ఓసీ మేనేజర్ రామకృష్ణ, మేనేజర్ (ఆపరేషన్) దుర్గాప్రసాద్, అడిషనల్ మేనేజర్ రమాకాంత్, సర్వే ఆఫీసర్ మధు, ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి శంకర్, వివిధ సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ సత్తా..

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో హార్వెస్ట్ ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి

ఇంటర్ ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో గణేష్ గౌతమ్ 975 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. సంధ్య 967, చంద్రసిద్ధార్థ్ 966, గోపీచంద్ 960 మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీలో జీవనతేజశ్రీ 467, అద్నాన్ ఖురేషి, నిఖిత్ 466, నివేదిత, వెంకటకౌషిక్ 465 మార్కులు సాధించినట్లు వివరించారు. గణితం 1ఏలో 11 మంది, గణితం 1బీలో 15 మంది, భౌతికశాస్త్రంలో 41 మంది, రసాయన శాస్త్రంలో 16 మంది వంద శాతం మార్కులు సాధించారన్నారు. అధ్యాపక బృందం సమష్టి కృషి, యాజమాన్య క్రమశిక్షణాయుత ప్రణాళిక విజయానికి బాటలు వేశాయనడంలో సందేహం లేదని ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి అన్నారు.

డాక్టర్స్ మెడికల్ కళాశాల సత్తా

సత్తా చాటిన విద్యార్థులతో డాక్టర్స్ మెడికల్ కళాశాల డైరెక్టర్స్ సతీశ్, భరణి

నగరంలోని డాక్టర్స్ మెడికల్ జూనియర్ కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ధరావత్ అంజలి 435 మార్కులు సాధించింది. బోడా ప్రియాంక 434 మార్కులు, వాంకుడోత్ తేజస్వి 431, మోక్షిత శరణ్య, సానియాలు 430, వెన్నెల 429 మార్కులతో సత్తా చాటిందని డైరెక్టర్స్ రాయల సతీష్, ఈగా భరణి కుమార్‌లు తెలిపారు. హర్షిత 428, పూజిత 427, మహి, స్ఫూర్తి, స్నిగ్ధలు 424 మార్కులతో రాణించారు. 400 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు సత్తా చాటారు. 78 మందికి'ఏ'గ్రేడ్‌లు వచ్చాయన్నారు. విద్యార్థులను డైరెక్టర్స్, అధ్యాపకులు అభినందించారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘనస్వాగతం



హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖమ్మం వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆత్మీయ స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ తదితర ప్రముఖులతో కలిసి హరీశ్‌రావుకు స్వాగతం పలికారు. హరీశ్‌రావును ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.

ఎన్నికలకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్లు బీ సత్యప్రసాద్, డీ మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలన్నారు. ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 26న నామినేషన్ల స్క్రూటీని ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల నిర్వహించాలని అన్నారు. 29న నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డీఆర్డీవో సన్యాసయ్య, జడ్పీ సీఈవో వినోద్, సీపీవో శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో గణేశ్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్ఐసీ కోఆర్డినేటర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

– హరీశ్‌రావు హెలికాప్టర్ తనిఖీ

లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం బుధవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రయాణించిన హెలికాప్టర్‌ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కే సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేశారు.

– ఆరో రోజు 14 నామినేషన్లు

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో బుధవారం ఆరో రోజున 14 నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మరోసారి అవకాశం ఇవ్వండి..

- బీఆర్ఎస్ అభ్యర్థి నామా

మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న నామా

మామిళ్లగూడెం, ఏప్రిల్ 24: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం బయట ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద జరిగిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, మేయర్ నీరజలతో కలిసి మీడియా పాయింట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండుసార్లు ఖమ్మం ఎంపీగా మీ ఆశీస్సులతో ఎన్నికై లోక్ సభ పక్షనేతగా ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బోనకల్లు, ఏప్రిల్ 24: మండలంలోని రావినూతల, జానకీపురం గ్రామాల్లో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఖమ్మం అదనపు కలెక్టర్ జీ మధుసూదన్‌నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులను పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల కమిషన్ పాటుపడుతుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో ఎల్ రాజునాయక్, ఆర్ఐ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ట్రాలీ ఆటోబోల్తా ..

పలువురికి గాయాలు

వేంసూరు, ఏప్రిల్ 24: కల్లూరు మండలంలోని లోకారం గ్రామానికి చెందిన పలువురు ట్రాలీ ఆటోలో వేంసూరు మండలం చౌడవరంలో జరిగిప వివాహ వేడుకల్లో బుధవారం పాల్గొని తిరిగి వెళ్తున్నారు. ఆటో చోడవరం మూలమలుపు వద్ద కుక్క అడ్డు రావడంతో ఆటో పల్టీ కొట్టింది. ట్రాలీ ఆటోలో ఉన్న కొందరికి గాయాలు కాగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకరి తలకు బలమైన గాయాలు కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 24: మండలంలోని బచ్చోడుతండాలో బుదవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చోడుతండాకు చెందిన భూక్యా మోహన్(38) ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన ఇంటివద్ద ఇనుప దండెపు తీగెకు టీ షర్ట్ ఆరేస్తుండగా కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి మోహన్‌ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య శిరీషా, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు

చింతకాని, ఏప్రిల్ 24: మండలంలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన పీ నర్సింహారావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదైంది. ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపిన వివరాల ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన సీహెచ్ బాబును ఓ పంచాయతీ విషయంలో నర్సింహారావును కులం పేరుతో దూషించారు. బాబు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తేజావత్ అగ్రిరామ్**, S/o : తండ్రి, వయస్సు : 49 సం॥లు, నివాసం : ఇ.నెం. 4-63, భద్రుతండ గ్రామం, ఏన్కూరు మండలం, నాచారం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : 1వ పార్టీ వారు : తేజావత్ అగ్రిరామ్, గారి వాటా విలువ రూ. 10,17,000/-లు, ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, భద్రుతండ గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన నాచారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన భద్రుతండ గ్రామములో గల గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 344.44లు ఇందుకు సరియగు చ॥మీ॥ 287.98 అందుగల ఇ.నెం. 4-63/1, అసెస్మెంట్ నెం. 92గా గల గృహము యొక్క ఆర్.సీ.సీ. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 408.0లు మరియు ఏ.సీ.సీ. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 288.0 లు. అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ. 8,000/-లు, గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 1216/2024** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : బానోత్ శంకర్ గారి భాళీ స్థలము, **ఉత్తరం** : తేజావత్ లకుపతి గారి గృహము, **దక్షిణం** : బానోతు వీరన్న గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ మంగ**, S/o : హరియ, వయస్సు : 38 సం॥లు, నివాసం : 4-91/3, నాచారం గ్రామము, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్ భద్రుతండా గ్రామపంచాయితీలో చేరిన నాచారం గ్రామ రెవిన్యూకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 237.94లు, ఇంకుకు సరియగు చ॥మీ॥ 198.94లు అందు గల ఇ.నెం. 4-91/3గా గల గృహము యొక్క ఆర్.సీ.సీ. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 677-00లు. మరియు ఏ.సీ.సీ. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 243.00లు అట్టి గృహము యొక్క వయస్సు.5 సం॥లు వార్షిక అద్దె రూ.36,000/-లు, అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు మరియు గ్రామ పంచాయితీ వారి సీటీపంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 1008/2024** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : ధరావత్ నందు లాల్ గారి గృహము, **ఉత్తరం** : బానోత్ నర్సమ్మ గారి గృహము, **దక్షిణం** : దారవత్ అహారియ్య గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ క్రిష్ణ**, S/o : సర్దన్, వయస్సు : 39 సం॥లు, నివాసం : ఇ.నెం. 4-122, భద్రుతండ గ్రామం, ఏన్కూరు మండలం, నాచారం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : 1వ పార్టీ వారు : బానోత్ క్రిష్ణ, గారి వాటా విలువ రూ. 13,20,000/-లు, ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, భద్రుతండ గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన నాచారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన భద్రుతండ గ్రామములో గల గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 213.82లు ఇందుకు సరియగు చ॥మీ॥ 178.27 అందుగల ఇ.నెం. 4-122, అసెస్మెంట్ నెం. 193గా గల గృహము యొక్క ఆర్.సీ.సీ. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 1155.0లు అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8000/-లు గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 999/2024** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : బానోత్ రాములు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పరిశాటి రాజేశ్వరరావు**, S/o: దేవయ్య, వయస్సు :37సం॥లు, **వృత్తి:** బిజినెస్, నివాసం: ఇ.నెం.2-253, మామునూరు గ్రామం, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించ